# మనం కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

మంగళవారం | 7 | ఫిబ్రవరి | 2023 | పేజీలు : 8




## ఇచ్చిన హామీ మేరకు

# యాదాద్రి బస్సు ప్రారంభించాం

### మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): కరీంనగర్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కరీంనగర్ నుండి యాదాద్రికి నేరుగా వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సర్వీసులను ప్రారంభించినట్లు రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ నుండి యాదాద్రి వెళ్ళే బస్సులను సోమవారం 1వ డిపోలో జెండా ఊపి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజల సౌలభ్యం కోసమే పని చేస్తామని, ఆర్టీసీ బస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ యాదాద్రిని నేడు గొప్ప పుణ్య క్షేత్రంగా తీర్చిదిద్దారని, ఒకప్పుడు యాదాద్రి కి వెళ్ళాలంటే హైదరాబాద్ వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కరీంనగర్ నుండి నేరుగా వెళ్లేలా సౌకర్యం కల్పించాలని ప్రజలు తమను కోరగా ప్రభుత్వానికి విన్నవించి బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండు బస్సులను ఆర్టీసీ నడుపుతుండగా, త్వరలో మరో రెండు కొత్త బస్సులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కరీంనగర్ నుండి ప్రారంభమయ్యే ఈ బస్సులు నుస్తులాపుర్, కొత్తపల్లి, చిగురుమామిడి, హుస్నాబాద్ మీదుగా 11 స్టాప్ లు ఉండనున్నట్లు తెలిపారు. బస్సులు ప్రతీ రోజు ఉదయం 6 గంటల నుండి రాత్రి వరకు నడపనున్నట్లు తెలిపారు.

ఈ బస్సులను యాదాద్రి ఎక్స్ప్రెస్ అని నామకరణం చేసినట్లు మంత్రి తెలిపారు. అనంతరం ఆర్టీసీ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు బోనాల శ్రీకాంత్, బుచ్చిరెడ్డి, దిండిగాల మహేష్, బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, కో ఆప్షన్ సభ్యుడు పుట్ట నరేందర్,ఆర్టీసీ ఆర్ఎం ఖుస్రోషహ్ ఖాన్, డిప్యూటీ ఆర్ ఎం లు చందర్ రావు, బీం రెడ్డి, డిపో మేనేజర్లు ప్రణీత్, మల్లయ్య, సూపర్వైజర్లు ప్రసాద్, వీరాస్వామి, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను

# సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్‌భాషా



జగిత్యాల 06. ఫిబ్రవరి 2023 ( మనం న్యూస్): ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి షేక్ .యాస్మిన్ భాష .సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 33 వినతులు వచ్చాయి.కార్యక్రమంలో జిల్లా అదునపు కలెక్టర్లు బిఎస్ లతా, మంద మకరంద, ఆర్డీవోలు మాధురి ,వినోద్ కుమార్ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## ప్రజల నుండి వచ్చిన అర్జీలను

# సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ



పెద్దపల్లి, ఫిబ్రవరి 06(మనం ప్రతినిధి): ప్రజావాణిలో ప్రజల వద్ద నుండి వచ్చిన అర్జీలను స త్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు వి.లక్ష్మీనారాయణ, కుమార్‌దీపక్‌లతో కలిసి ప్రజల నుండి (55) అర్జీలను స్వీకరించారు. స్వీకరించిన అర్జీలను పరిశీలన చేసి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లిలో రియల్టర్ల మాయాజాలం

### ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్న వైనం

5 లో



# భూస్వాములకు రైతుబంధు ఇవ్వడం కాదు,
# అనాధలను ఆదుకోండి

## ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి6(మనం న్యూస్): భూస్వాములకు, మంత్రులకు రైతుబంధు ఇవ్వడం కాదు, అనాధలకు చేయూత అందించాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ గతంలో సీఎం కేసీఆర్ అనాధల సంక్షేమం కోసం ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. వందల ఎకరాలు ఉన్న భూస్వాములకు, మల్లారెడ్డి లాంటి మంత్రికి రైతుబంధు ఇవ్వవలసిన అవసరం లేదని అనాధల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని అన్నారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం అనాధల సంక్షేమ చట్టం అమల్లోకి తీసుకురావాలని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఈ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కానాపురం లక్ష్మణ్ , ఆవునూరి ప్రభాకర్ గుండా థామస్ తదితరులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో కరపత్రాల పంపిణీ



ఇల్లందకుంట, ఫిబ్రవరి 6 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమానికి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వంగ రామకృష్ణ, గూడెపు ఓదెలు, కళ్లెం తిరుపతిరెడ్డి, మంకు ఐలయ్య, కిషన్ రెడ్డి, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, భోగం సాయిరామ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెద్ది శివ, పసునూటి శ్రీకాంత్, గుండారపు సాయి, భోగం శ్యామ్, జిల్లేల సందీప్ రెడ్డి, వెంకటేష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక కార్యకర్త ఏగోలపు సదయ్యగౌడ్‌కు డాక్టరేట్



సుల్తానాబాద్,ఫిబ్రవరి 06 మనం న్యూస్ ః సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఏగోలపు సదయ్యగౌడ్‌కు డాక్టరేట్ డిగ్రీతో సన్మానించారు. ఏగోలపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గత 18 సంవత్సరాల నుండి చేస్తున్న సేవా కార్యక్రమాలతో పాటు కరోనా విపత్కర సమయంలో చేసిన సేవలను గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వ్యవస్థాపకులు,చైర్మన్ డాక్టర్ పి.మాన్యుల్ తమిళనాడు రాష్ట్రం ఊటీ లోని రిసోర్స్ సెంటర్ ఫర్ ట్రైబల్ కల్చర్,సోషల్ లీడర్స్ కాన్ఫరెన్స్ 2023 కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రముఖ మేధావులు,మాజీ ఐఎఎస్ కే.సంపత,మాజీ ఐఎఎస్ కుమార్,ఎస్.పులికేసి,డాక్టర్ సిద్దార్థన్,డాక్టర్ జగన్నాథ్,అల్వాస్ చేతుల మీదుగా ఏగోలపు సదయ్యగౌడ్‌కు డాక్టరేట్ పట్టాతో పాటు గోల్డ్ మెడల్ ప్రధానం చేసారు. ఈ సందర్భంగా ఏగోలపు సదయ్యగౌడ్ మాట్లాడుతూ తమ సేవ కార్యక్రమాలను గుర్తించి డాక్టరేట్ కు ఎంపిక చేసిన గ్లోబల్ హుమన్ పీస్ యూనివర్శిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు,మేధావులు,పలువురు ప్రముఖులు అభినిందించారు.

## ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బిజెపి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి




ధర్మపురి,ఫిబ్రవరి 06 మనం న్యూస్ ః బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మారిపల్లి సత్యం పట్టణ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ కుమార్ పట్టణ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బూత్ లెవెల్ కమిటీలను పూర్తిచేయాలని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలి బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ బీజేపీ పట్టణ అధ్యక్షుడు బెజ్జరపు లవన్,జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్,కిసాన్ మోర్చా ఉపాధ్యాక్షుడు బండారి లక్ష్మణ్,ఓబీసీ మోర్చా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్,భాజపా పట్టణ ప్రధాన కార్యదర్శి కస్తూరి శరత్,బాకీ రాజేష్,నారవేణి మూర్తి,గాజు భాస్కర్,అప్పం మల్లేష్,దివిటి శ్రీధర్,ప్రణీత్,సంగి మాధవ్,పల్లెర్ల సురేందర్,కశెట్టి హరీష్,అప్పం శ్రీనివాస్,విరవేని నగేష్,సోమిశెట్టి శివసాయి, తిరుమందాసు సత్యనారాయణ ,శ్రవణ్,రాజశేఖర్,నాగులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జడ్పీటిసి సభ్యులు



ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 6 (మనం న్యూస్)ః ఎల్లారెడ్డిపేట మండలం గుండారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తోన్న మధ్యాహ్న భోజనాన్ని ఎల్లారెడ్డిపేట జడ్పీటి సి సభ్యులు చీటీ లక్ష్మణరావు సోమవారం పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల విద్యార్థులు, సర్పంచ్ శంకర్ నాయక్‌లు మాట్లాడుతూ తాగునీటి కోసం చాలా ఇబ్బందిగా ఉందని, బోరుబావిలో మోటర్ కాలిపోయిందని మోటర్ ఇప్పించాలని లక్ష్మణ రావు ను కోరారు. ఈ సందర్భంగా స్పందించిన ఆయన మోటర్ ఇప్పించడానికి అంగీకరించారు. స్వీపర్ గుణుగంటి లక్ష్మి కి గత సంవత్సరం కాలంగా వేతనాలు రావటం లేదని, ఇప్పించాలని విద్యాకమిటీ అధ్యక్షులు భూక్యా శ్రీనివాస్, గత నాలుగు నెలలుగా తమకు బిల్లులు రావడం లేదని, మధ్యాహ్న భోజన నిర్వాహకులు రాజమ్మ, నాజమ్మ లు లక్ష్మణ్‌రావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, ఎఎంసి మాజీ చైర్మన్ గుళ్ళపల్లి నర్సింహారెడ్డి , బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బండారి బాల్ రెడ్డి, గుండారం గ్రామ శాఖ అధ్యక్షులు పసుల భాస్కర్, గ్రామస్తులు మల్లేశం, జంగం మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి గడప గడపకి కాంగ్రెస్ పార్టీని తీసుకువెళ్లాలి




ధర్మపురి,ఫిబ్రవరి 06 మనం న్యూస్ ః కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సోమవారం రోజున హాత్ సే హాత్ జోడో యాత్రిని ప్రారంభించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును ఎండగడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి దళితులకు మూడెకరాల భూమి ఇస్తా అన్నాడు. ధర్మపురి క్షేత్రానికి సుమారు 500 కోట్లు ఇస్తానని ధర్మపురి గోదావరి తలపున ఉండి ఇక్కడ ప్రాంతానికి నీళ్లు అందించడంలో ధర్మపురి శాసనసభ్యులు విఫలవయ్యారని ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కాంగ్రెస్ పార్టీని గడపగడపకి తీసుకు వెళ్లే విధంగా కష్టపడాలని పిలుపునిచ్చారు.

## గంజాయి అక్రమ రవాణా ముఠా గట్టు రట్టు

### - ఏడుగురి అరెస్టు




కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 6 (మనం న్యూస్)ః గంజాయిని అక్రమంగా రవాణా సాగిస్తూ విక్రయాలకు పాల్పడుతున్న ఏడుగురు సభ్యులకు చెందిన ముఠాను కరీంనగర్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. నిందితులకు సంబంధించిన వివరాలను సోమవారం సిపి సుబ్బారాయుడు మీడియాకు వెల్లడించారు. ఆయన కథనం ప్రకారం.. కరీంనగర్‌లో నివాసం ఉంటూ వివిధ రకాల వృత్తులు చేసుకుంటున్న బెజ్జంకి మండలం రేగులపల్లి నిషాని హరికష్ణ (27), ఎలగందల్‌కు చెందిన నిషాని సాయికష్ణ (22), బావుపేటకు చెందిన దూళం అభిరాం (19), నేపాల్ నుండి వచ్చి కిసాన్‌నగర్‌లో ఉంటున్న బహదూర్ లక్ష్మణ్ (19), సుభాష్‌నగర్‌కు చెందిన యండి.అలీ అలియాస్ సోను (26), సరస్వతి నగర్‌లో ఉంటున్న మంచిర్యాలకు చెందిన గంప గోవర్ధన్ (24), కిసాన్ నగర్ కు చెందిన చెల్పూరి విలాస్ (22)లు గంజాయి సేవిస్తూ జల్సాలకు అలవాటు పడ్డారు. గత కొంత కాలంగా జల్సాలకు డబ్బులు సరిపోకపోవడం, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఇతర ప్రాంతాల నుండి గంజాయిని కొనుగోలు చేసి కరీంనగర్ చుట్టుపక్క ప్రాంతాల్లో విక్రయాలకు పాల్పడుతున్నారు. గంజాయిని అక్రమంగా ఇతర ప్రాంతాల నుండి తీసుకు వస్తున్న ముఠాల పై నిఘా తీవ్రం చేసిన కరీంనగర్ పోలీసులు రెండు గ్రూపులు గా ఏర్పడి గంజాయి విక్రయిస్తున్న బహదూర్ లక్ష్మణ్, యండి అలీ అలియాస్ సోను, గంప గోవర్ధన్, చెల్పూరి విలాస్ ల గ్రూపును కిసాన్ నగర్ ప్రాంతంలోని శివాజీనగర్ లో వల పన్ని పట్టుకున్నారు. వీరివద్ద నుండి 45వేల రూపాయల విలువచేసే 15కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిషాని హరికష్ణ, నిషాని సాయికష్ణ, దూలం అభిరాంల గ్రూపును మల్కాపూర్ శివారులో పట్టుకున్నారు. వీరివద్ద నుండి 45వేల రూపాయల విలువచేసే 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. వీరిపై కరీంనగర్ రూరల్, కొత్తపల్లి పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. వివిధ రకాల వృత్తులు చేసుకుంటూ జీవనోపాధిని కొనసాగిస్తున్న కూలీలు, ఆటోడ్రైవర్లు, గంజాయికి అలవాటుపడిన బానిస యువకులు, విద్యార్థులకు అధిక ధరలకు విక్రయిస్తూ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులను సంపాదిస్తూ జల్సాలకు పాల్పడుతున్నారు. గంజాయి సేవించడం ద్వారా ఏర్పడిన పరిచయాలతో తూర్పు గోదావరి జిల్లా సీలేరు ప్రాంతానికి చెందిన సుబ్బారావు నుండి కొనుగోలు చేసుకుని వస్తున్నారు. వారం రోజుల క్రితం దిగుమతి చేసుకున్న 20 కిలోల గంజాయిని వీరు రెండు బృందాలుగా ఏర్పడి 17 కిలోల గంజాయిని విక్రయించారు.

### గంజాయి విక్రయించినా, సేవించినా కఠిన చర్యలు

### ః సిపి సుబ్బారాయుడు

గంజాయి విక్రయాలకు పాల్పడినా, సేవించినా కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమీషర్ ఎల్ సుబ్బరాయుడు హెచ్చరించారు. ఇదివరకు పట్టుబడిన నిందితుల వద్ద నుండి నగరంలో గంజాయి అమ్మేవారు, సేవించేవారి వివరాలు పోలీస్ స్టేషన్ల వారిగా సేకరించినట్లు తెలిపారు. వారిపైన నిరంతరమైన నిఘా ఏర్పాటు చేసినట్లు, ఇకపై ఎవరైనా గంజాయితో పట్టుబడినా, తీరు మార్చుకోకుండా మళ్లీ అదే తరహా నేరాలకు పాల్పడినా వారిపై పీడీయాక్టును అమలు చేస్తామని చెప్పారు.

# కేంద్ర ప్రభుత్వ పాలనలో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

## ప్రజలకు తెలిపేందుకే కాంగ్రెస్ హాత్ సె హాత్ జోడో అభియాన్

### సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6, (మనం న్యూస్): కేంద్ర ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వివిధ సమస్యలను తెలుసుకుంటూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర విజయవంతమైన నేపథ్యంలో హాత్ సె హాత్ జోడో అభియాన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిందని సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ అన్నారు.సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కరపత్రాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బిజెపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నిత్యావసర ధరల పెరుగుదలతో పాటు ఇంధన ధరల పెరుగుదల వంటి సమస్యలను ప్రజలకు తెలిసే విధంగా హాత్ సె హాత్ జోడో అభియాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ దుర్మార్గ పాలనను చేస్తుందని అన్నారు. నేటి నుంచి రెండు నెలలపాటు గ్రామస్థాయిలో కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఇంటింటికి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గ పాలన గూర్చి తెలిసే విధంగా తెలియజెప్పనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, జిల్లా ఎస్సీ సెల్



అధ్యక్షుడు ఆకునూరి బాలరాజ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, మైనారిటీ నాయకులు హైమద్ ఖాన్, బీసీ సెల్ అధ్యక్షుడు శ్రీరాముల వెంకటేశం, పట్టణ కార్యదర్శి వెంగళ అశోక్, కార్యదర్శి తాటికొండ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు రియాజుద్దీన్, పర్వీజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు రెడ్డి మల్ల భాను, అక్కినేని సతీష్, కార్యదర్శి సంగం శ్రీనివాస్, మల్లికార్జున్, మహిళ నాయకురాలు సానియా తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్



గంభీరావుపేట ,ఫిబ్రవరి06( మనం న్యూస్):గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మార్షల్ ఆర్ట్ లో శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయులు బోయన్న గారి నారాయణ తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మాయిలకు ఆత్మరక్షణకు మార్షల్ ఆర్ట్ ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. ప్రభుత్వము మంచి ఆలోచనతో ముందుకు వెళుతుందని ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా విద్యాశాఖ ఇలాంటి కార్యక్రమాలు పాఠశాలలలో ప్రవేశపెట్టడం ఎంతో అభినందనీయమన్నారు.అదేవిధంగా మార్షల్ ఆర్ట్ ట్రైనర్ బుచ్చిబాబు మాట్లాడుతూ నేటి సమాజంలో స్వీయ రక్షణ తప్పనిసరిని అలాంటి పరిస్థితులలో ప్రభుత్వం మంచి ఆలోచన చేయడం హర్షించదగ్గ విషయమని పాఠశాల స్థాయిలో పిల్లలందరికీ ఈ మెలకువలు ఎంతో అవసరమని అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారేపల్లి రాజు దాసరి శ్రీధర్ గోల్కొండ శ్రీధర్ పాశం భాస్కర్ లతోపాటు పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## యువతకు క్రికెట్ బ్యాట్స్ అందజేత



కోరుట్ల ఫిబ్రవరి 6 (మనం న్యూస్): కథలపూర్ మండలంలోని దుంపేట గ్రామంలో సోమవారం రోజున యువతకు క్రికెట్ బ్యాట్స్ బిజెపి వేములవాడ నియోజకవర్గ నాయకులు, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువత జాతీయత వాదం వైపు నడవాలని కోరారు. గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని యువకులని ప్రోత్సాహించాలన్నారు., యువత క్రీడల్లో ముందు ఉండాలని, ప్రతీ గ్రామంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. చెడు మార్గంలో వెళ్లనివ్వకుండ యువత క్రీడా రంగాల్లో ముందు కెళ్లాలని భావించి బ్యాట్స్ అందచేశారు. కార్యక్రమంలో అంబటి పురుషోత్తం, ప్రశాంత్, అనిల్ రెడ్డి, ప్రశాంత్, జై అరవింద్, షారుక్, సంజయ్, మనోజ్, బన్నీ, మిథున్, విష్ణు, శ్రవణ్, గణేష్, ఆనంద్, రుతిక్, నవరాజ్, యువకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని పర్యవేక్షించిన బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల



కరీంనగర్ టౌన్ ఫిబ్రవరి 06 (మనం న్యూస్): నగరంలోని 37వ డివిజన్ రాంనగర్ లోని మహిళాంసంఘ భవనంలో ఏర్పాటు చేసిన 'కంటి వెలుగు క్యాంప్ ను బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ పర్యవేక్షించారు. అనంతరం కంటి పరీక్ష చేయించుకున్నారు. ఈ సందర్భంగా చల్ల హరిశంకర్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు పథకాన్ని పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అందరూ ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరు కంటి పరీక్షలు చేయించుకునే విధంగా అవగాహన కల్పిస్తూ కంటి వెలుగు సెంటర్లకు తీసుకెళ్లి కంటిపరీక్షలు చేయించుకునే విధంగా చూడాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కళ్ల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండాలన్న లక్ష్యంతో ప్రపంచ రికార్డ్ నెలకొల్పేవిధంగా సిఎం కెసిఆర్ చేపడుతున్న ఇంటి వెలుగు పథకంలో ప్రతి కార్యకర్త భాగస్వాములు కావాలన్నారు. నగరంలో గత 15రోజులుగా 13 కేంద్రాలలో ప్రస్తుతంకంటి వెలుగు శిబిరాలు సాగుతున్నాయన్నార్లు. కంటిపరీక్షలు చేయించుకున్నప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మందులు, అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు అందే విధంగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ నగర అధ్యక్షులు ఆరె రవి, చేతి చంద్రశేఖర్, చల్ల. రాజేంద్రప్రసాద్, డివిజ యూత్ అధ్యక్షులు వంగ హరిష్ గౌడ్, ఎడమయిన సనివాస్ రెడ్డి, అనుమల్ల ఉమా శంకర్, కామినేని శ్రీధర్, నగర ఆఖిల పార్టీ ప్రధాన కార్యదర్శి , కార్యకర్తలు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తికి సన్మానం



కరీంనగర్ లీగల్, ఫిబ్రవరి 06( మనం న్యూస్): బదిలీపై వెళ్తున్న మొదటి అదనపు జిల్లా సెషన్స్ జడ్జి జి. భవానిచంద్రను బార్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఇట్టి కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రం రాజిరెడ్డి ,ప్రధాన కార్యదర్శి లింగంపల్లి నాగరాజు, కార్యనిర్వాహణ వర్గం ,సీనియర్, జూనియర్ ,మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో కాంగ్రెస్ నాయకులు



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 06,(మనం న్యూస్) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు తలపెట్టిన నిరసనకు తరలి వెళ్తున్నరన్న సమాచారం మేరకు సోమవారం కాంగ్రెస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. బీజేపీ ప్రభుత్వానికి రోజులు దగ్గారపడ్డాయన్నారు.ఈ నిరసనలో నాయకులు పానుగంటి కిరణ్‌రెడ్డి, కాశిరెడ్డి, రామకృష్ణారెడ్డి, సమ్మెట సంపత్, నమిండ్ల మధు, ఐలయ్య, ఇమ్మడి దయాకర్, నగునూరి మల్లయ్య తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి



గంభీరావుపేట, ఫిబ్రవరి 06( మనం న్యూస్): ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతంతో ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది .మండల పరిధిలో ని నాగంపేట గ్రామానికి చెందిన నడిపి బాబు (54) వ్యక్తి నిత్యం లాగానే తన వ్యవసాయ భూమిలోని టమాట తోటకు నీరు పెట్టడానికి వెళ్ళినాడు. ఉదయం ఇంటి నుండి పొలానికి వెళ్లిన బాబు 11 గంటలైనా తిరిగి ఇంటికి రాకపోవడంతో అనుమానం వచ్చి తోట వద్దకు వెళ్లగా బాబు మృతి చెందినట్లు కుటుంబీకులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. టమాట తోట వద్ద వెలుతురు ఉండటానికి ఒక బల్బు అమర్చినట్లు దానికి సంబంధించిన విద్యుత్ వైరు షాక్ తగిలి మృతి చెందినట్లుగా ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతునికి భార్య ఎల్లవ్వ ఇరువురు కుమారులు కలిగి ఉన్నారు. ఫిర్యాదు మేరకు శవ పంచనామా జరిపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ మహేష్ తెలిపారు.

## ఆయిల్ ఫామ్ మొక్కలను నాటిన ఎంపిపి



రాయికల్ పిబ్రవరి 5( మనం న్యూస్): రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా సోమ లక్ష్మరెడ్డి రైతు 2 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ మొక్కలను రాయికల్ మండల ఎంపిపి శ్రీమతి లావుడ్యా సంధ్యారాణి నాటారు.అనంతరం భూపతిపూర్ గ్రామంలో మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను పరిశీలించారు.ఈకార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు మోహన్ రావు , ఒడ్డెలింగపూర్ గ్రామ సర్పంచ్ పాలకుర్తి రవి, ఉద్యానవన శాఖ డివిజన్ అధికారి స్పందన, మండల అధికారి భూక్య రాజేష్,గ్రామ చింతలూరు మోహన్ రావు రామాజీపేట చల్ల మల్లారెడ్డి రైతులు పాల్గొన్నారు.

# రూ.40 లక్షలతో నూతన విద్యుత్ స్తంభాల నిర్మాణం

## మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6, (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని స్థానిక వెంకంపేట ప్రధాన రహదారి వెంట నూతన విద్యుత్ స్తంభాల స్థాపన పనులకు పురపలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ, టీఎస్పిటీడీఎస్ చైర్మన్ గూడూరు ప్రవీణ్, సెస్ చైర్మన్ చిక్కాల రామారావులు సోమవారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ఆలోచనలు కనుగుణంగా రోజురోజుకీ పెరుగుతున్న జనాభా యొక్క రోజువారి ప్రయాణ కార్యకలాపాల దృష్ట్యా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మంత్రి కేటీఆర్ సహకారంతో వెంకంపేట ప్రధాన రహదారి విస్తరణ పనులను దాదాపు 2 కోట్ల 25 లక్షల రూపాయల ప్రత్యేక నిధులతో చేపడుతున్నామని అన్నారు. రహదారి వెంట నిత్యం జన అవసరాల వల్ల వెలువడే మురికి నీరు, వర్షాకాలం వర్షాల వల్ల ఏర్పడే వర్షపు నీరు ప్రవహించే విదంగా భవిష్యత్ అవసరాల దృష్ట మురికికాలువ విస్తరణ పనులను చేపట్టి పూర్తి చేయడం జరిగిందని అన్నారు. దాదాపు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో సిరిసిల్ల పురపాలక సంఘ పరిధిలోని ప్రతి ఇంటికి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించేలా ఏర్పరుస్తున్న నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాట్లలో భాగంగా దాదాపు 40 లక్షల రూపాయల నిధులతో వెంకంపేట ప్రధాన రహదారికి ఇరువైపులా నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని అన్నారు.

అదేవిధంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు మౌలిక వసతులు కల్పించే విధంగా మంత్రి కేటీఆర్ గతంలో సిరిసిల్ల పురపాలక సంఘం అభివృద్ధికి కేటాయించిన దాదాపు 15 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులతో పురపాలక సంఘ పరిధిలోని అన్ని వార్డులలో పలు అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని వరదల సమస్యలు మళ్లీ పునరావృతం కాకుండా ఉండేలాచాలా సంవత్సరాల క్రితం నిర్మించబడి శిథిలావస్థకు చేరుకున్న ఉదర కాలువను6 కోట్ల 21 లక్షల రూపాయలతో పునర్ నిర్మిస్తున్నామని అన్నారు. సిరిసిల్ల పురపాలక సంఘాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తూ ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తూ దేశస్థాయిలో సిరిసిల్లకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు.రహదారులే అభివృద్ధి సూచికలు, అతి త్వరలోనే మంచి నాణ్యత ప్రమాణాలతో వెంకంపేట రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ సభ్యులు రాపల్లి అరుణ లక్ష్మీనారాయణ కల్లూరి లత మధూ, గెంట్యాల శ్రీనివాస్, కల్లూరి రాజు, దిడ్డి మాధవి రాజు, ఆకుల కృష్ణ (చిన్న), సెస్ డైరెక్టర్లు దార్నం లక్ష్మీనారాయణ, దిడ్డి రమాదేవి శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, దిడ్డి శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్టర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజ వాగ్గేయకారుడి మృతి కళ రంగానికి తీరని లోటు



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 06,(మనం న్యూస్) : మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన ప్రజా వాగ్దేయకారుడు మొలుగూరి సాంబన్న మృతి కళారంగానికి తీరని లోటని ద్రావిడ సాంస్కృతిక కళా మండలి సభ్యులు విచారం వ్యక్తం చేస్తూ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూడ నమ్మకాల నిర్మూల కోసం కృషి చేయటంతో పాటుగా తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్రను పోషించారని గుర్తు చేశారు.

## నిరుపేదలను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్



హుజూరాబాద్‌రూరల్, ఫిబ్రవరి 06,(మనం న్యూస్) : ఓసీలోని నిరు పేదలను నిరాశపరిచిన రాష్ట్ర బడ్జెట్ ఉందని ఓసీ సామాజిక సంఘాల సమాఖ్య జాతీయ అద్యక్షుడు పోలాడి రామారావు, రెడ్డి జేఏసీ రాష్ట్ర అద్యక్షుడు అప్పమ్మలు ఆరోపించారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సీఎం కేసీఆర్ గతంలో ఇచ్చిన హామీల మేరకు ఓసీ కార్పొరేషన్ ఏర్పాటుకు నిధులు కేటాయించలేదన్నారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాల ప్రకారం రెడ్డి, వైశ్య కులాల్లోని పేదల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులను కేటాయించాలన్నారు. ఓసీల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చకపోతే ఆందోళనలను ఉదృతం చేస్తామన్నారు.

## జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థుల ప్రతిభ



హుజూరాబాద్‌టౌన్, ఫిబ్రవరి 06,(మనం న్యూస్) : వరంగల్ జిల్లా నర్సంపేట్‌లోని పద్మశాలి భవనంలో ఈ నెల 5న నిర్వహించిన జాతీయస్థాయ కరాటే పోటీల్లో హుజూరాబాద్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబర్చినట్లు కరాటే రాష్ట్ర ఉపాధ్యక్షులు భూసారపు బాపురావు, జిల్లా అద్యక్షులు రొంటాల రాజ్‌కుమార్‌లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కరాటే పోటీల్లో హుజూరాబాద్ నుంచి 29 మంది విద్యార్థులు పాల్గొనగా కట్టాస్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి మోడల్స్‌ను సాధించటంతో పాటుగా ఓవరాల్ గ్రాండ్ చాంఫియన్ షిప్ సాధించారు. ఈ మోడల్స్ సాధించిన విద్యార్థులను ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్, ఎస్సీ కార్పొరేషన్ బండ శ్రీనివాస్, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి గెల్లు శ్రీనివాస్‌యాదవ్,మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, నాయకులు వొడితెల ప్రణవ్‌లు అభినందించారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

చిగురుమామిడి,ఫిబ్రవరి 06,(మనం న్యూస్) : కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ మండలాద్యక్షుడు కంది తిరుపతిరెడ్డి అన్నారు. జాతీయ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన జోడో యాత్ర అవశ్యకత గురించి ప్రజలకు తెలియజేసేందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టిన హథ్‌సే హాథ్ జోడో అబియాన్ కార్యక్రమంపై అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలో వాల్ పోస్టర్లు పట్టుకొని వాడవాడలా తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే కనిపిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వొరుగంటి భారతితదేవి, చిటుమల్ల రవీందర్,ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, పూల లచ్చిరెడ్డి, పొన్నం సంపత్, ఎండీ శాబోద్దీన్, భగవాన్ ప్రసాద్, తిరుపతి, పోలు శ్రీనివాస్, ఇనుగాల శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్‌సింగ్, కునచ్చుల బాలయ్య, గాజపాక సునీల్, వర్ణకొండల్‌రెడ్డి, సునీల్, ఎనగందుల లక్ష్మణ్, శివకుమార్, సంపత్, రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.



# మెట్ పల్లిలో రియల్టర్ల మాయాజాలం

## ప్రభుత్వ భూములను అమ్ముకుంటున్న వైనం

మెట్‌పల్లి, ఫిబ్రవరి 6 (మనం న్యూస్)ః జగిత్యాల జిల్లా మెట్‌పల్లి డివిజన్‌లో రియల్టర్ల మాయాజాలం కొనసాగుతోంది. ప్రభుత్వ భూమి కనిపించిందంటే చాలు రాత్రికి రాత్రే దాన్ని విక్రయానికి పెడుతున్నారు. ప్రభుత్వ నిబందనలు, నియమాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా ప్రభుత్వ ఆస్తులను కబ్జాకు గురిచేస్తూ విక్రయాలు సాగించి లక్షల రూపాయలు గడిస్తున్నారు. మెట్ పల్లి డివిజన్‌గా ఏర్పడిన అనంతరం ఈ ప్రాంతంలోని భూములకు రెక్కలొచ్చాయి. మధ్యతరగతి వారికి ఒక గుంట భూమి ఉంటే కుటుంబం మొత్తం బతుకు జీవుడా అంటూ బతుకెల్లదీస్తుంటే ఇదే అదనుగా భావించిన కొందరు రియల్టర్లు ప్రభుత్వ భూములను కబ్జా చేసి అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి సంఘటన ఒకటి మనం పత్రిక దృష్టికి వచ్చింది. వివరాల్లోకి వెళితే పట్టణము మీదుగా రైల్వే లైను వెళ్లడంతో రైల్వే శాఖ వారు భూములను సేకరించి పట్టాదారులకు దానికి సంబంధించిన డబ్బులు చెల్లించారు. కాగా రైల్వే శాఖ భూములు కొనుగోలు చేయకముందే ఈ ప్రాంతంలో ఎస్సారెస్పీ డిస్ట్రిబ్యూటరీ కాల్వ ఉండేది. రైల్వే పనుల్లో భాగంగా డిస్ట్రిబ్యూటరీ కాలువ కాస్తా కనుమరుగైంది. ఇదే అదనుగా భావించిన ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి, ప్రముఖ వ్యాపారవేత్త ఒకరు బడుగు, బలహీన వర్గాలను ఎంచుకొని ఈ డిస్ట్రిబ్యూటరీ కాలువకు చెందిన భూములు రిజిస్ట్రేషన్ కావ ని పేర్కొంటూ గత ఆరు సంవత్సరాల నుండి అట్టడుగు వర్గాలకు చెందిన భూములతో పాటు ప్రభుత్వ భూములను అమ్ముతూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నాడు. ఆయనను చూసిన మరికొందరు ఆ భూములను కలుపుకొని కబ్జా చేస్తున్నారు. ఇలాంటి



సంఘటనలు పట్టణంలో కోకొల్లలు జరుగుతున్నాయి. అలాంటి భూములు కొన్న వారు వివరాలు తెలుసుకొని తమ డబ్బులు తిరిగి ఇవ్వాలని, లేని పక్షంలో వేరే భూములను ఇవ్వాలని పోరు పెడుతుండడంతో రేపు, మాపంటూ కాలయాపన చేస్తున్నారు. గత మూడు సంవత్సరాల క్రితం ఇలాంటి ప్రభుత్వ భూములను అమ్ముకున్న సంఘటన పట్టణంలో దుమారం రేపింది. ఇప్పుడు తిరిగి అదే కథ పునరావృతమవుతోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కళ్లు తెరిచి ప్రభుత్వ భూములను కాపాడడంతో పాటు అమాయకులు నష్టపోకుండా చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

## పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుంది

### ఎస్పీ అఖిల్ మహాజన్



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 6, (మనం న్యూస్): పోలీసు కుటుంబాలకు పోలీసు శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని రాజన్న సిరిసిల్ల ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తూ గత సంవత్సరం అనారోగ్యంతో మరణించిన ఉపేందర్ కుటుంబానికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అఖిల్ మహాజన్ కార్పస్ ఫండ్ కింద 60 వేల రూపాయల విలువ గల చెక్కును అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపేందర్ కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను వీలైనంత త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. పోలీసుల కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు.

## సొంతింటి నిర్మాణానికి రూ.5లక్షలు అందించాలి

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి సృజన్ కుమార్



కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్)ః రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో కేవలం సొంత ఇంటి స్థలం ఉన్న వారికి మాత్రమే ఇల్లు నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు ఇస్తామని ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ప్రకటించడం సరైంది కాదని, ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ ఒక ప్రనటనలో డిమాండ్ చేశారు. సోమవారం ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్ ప్రవేశ పెడుతూ రాష్ట్రంలో ఉన్న ఇండ్లు లేని పేదలకు సొంత జాగా ఉన్న వారికి నియోజకవర్గంలో 2 వేల మందికి మాత్రమే ఇల్లు నిర్మాణాల కోసం 7వేల890 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించడం వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగం జరగదని పేర్కొన్నారు. ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉంటే బడ్జెట్ కేటాయింపులు పెంచాలని తెలిపారు. లక్షలాది మంది పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వ్యవసాయ కూలీలు, ఇతర కార్మికులు సొంత ఇల్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ ఇండ్ల కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరిగి,దరఖాస్తులు చేసుకున్న వారికి న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సొంత జాగ ఉన్న వారికి 3 లక్షలు ఇస్తామని ప్రకటించడం వల్ల పేద వర్గాలకు ఒరిగేది ఏమి లేదని పేర్కొన్నారు.పెరిగిన ధరలను దృష్టిలో ఉంచుకుని అర్హత కలిగిన ఇల్లు లేని ప్రతి ఒక్కరికి సొంత జాగ ఉండాలనే ఆంక్షలు లేకుండా ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని సృజన్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఖనిలో హాథ్‌సే హాద్ జోడో అభియాన్ యాత్ర



గోదావరిఖని, ఫిబ్రవరి 06(మనం న్యూస్): హాథ్ సే హాథ్ జోడో అభియాన్ యాత్రను పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్ సింగ్‌రాజ్‌ఠాకూర్ సోమవారం గోదావరిఖని పట్టణంలో ప్రారంభించారు. ఏఐసీసీ,టీపీసీసీ పిలుపు మేరకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్పూర్తితో రామగుండం నియోజకవర్గంలోని 50,31డివిజన్‌లో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇంటి ఇంటికి తిరిగి బిజేపీ,బీఆర్ఎస్ ప్రభుత్వాల ద్వందనీతిని, మోసపూరిత హామీలతో ప్రజలకు జరిగిని అన్యాయం గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ హాయంలో జరిగిన అభివృద్ధి, ప్రజలకు కోసం చేపట్టిన సంక్షేమ పథకాలను తెలియజేశాను. అలాగే రైతుల కోసం రూపొందించిన వరంగల్ రైతు డిక్లరేషన్ గురించి తెలిపి, కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజలకు అండగా ఉంటుందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. ఓసిపి 5తో ఈప్రాంతాన్ని బొందలగడ్డగా మారుస్తున్నారని ఆరోపించారు. ఈప్రాంతంలో సింగరేని, ఎన్టిపీసీ, ఆర్ఎఫ్‌సీ ఎల్ సంస్థలు ఉన్న స్థానిక యువతకు ఉద్యోగాలు లేక డబ్బులు పెట్టి మోసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాయమాటలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను రాజ్‌ఠాకూర్ కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు బొంతల రాజేశ్,కాల్వ లింగస్వామి, మహంకాళిస్వామి, రవికుమార్, ముస్తఫా,గాదం విజయానందు, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్,బొమ్మక రాజేష్, గట్ల రామేష్, తాళ్లపల్లి యుగందర్ ,పంజాశ్రీనివాస్,మారేలి రాజిరెడ్డి, చుక్కల శ్రీనివాస్, నాజీమొద్దిన్,కౌటం సతీష్, ఎంచర్ల మహేష్, పీక అరుణ్‌కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్ ఎన్నికల స్టంట్ మాత్రమే

### - పేదలకు ఒరిగేదేమీ లేదు

### : బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి



ఇల్లందకుంట, ఫిబ్రవరి 6 (మనం న్యూస్)ః సోమవారం రోజు శాసనసభలో హరీష్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎలక్షన్ స్టంట్ గా ఉందని భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల ప్రధానకార్యదర్శి బైరెడ్డి రమణారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ వల్ల పేదలకు ఒరిగేదేమీ లేదన్నారు. బిఆర్ఎస్ నాయకత్వానికి ఎన్నికలు వస్తేనే ప్రజలు, పనులు గుర్తుకు వస్తాయన్నారు. గత సంవత్సరం ఇచ్చిన హామీలు నెరవేర్చలేని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అంకెల గారడీ బడ్జెట్‌ను ప్రజలముందుంచిందని విమర్శించారు. 2018 ఎన్నికల సమయంలో కెసిఆర్ హామీ ఇచ్చిన నిరుద్యోగ భృతి ఇంకా కార్యరూపం దాల్చలేదని, గత బడ్జెట్ లో మూడు వేల కోట్లు కేటాయించిన డబ్బులు ఎటు మళ్లించారో చెప్పాలన్నారు. ఈ బడ్జెట్‌లో కూడా నిరుద్యోగభృతి గురించి ఊసెత్తక రాష్ట్రంలోని యువతను మోసం చేశారని వ్యాఖ్యానించారు. కెసిఆర్ ప్రభుత్వం రైతు వ్యతిరేక, నిరుద్యోగ వ్యతిరేక ప్రభుత్వమని మరోసారి బడ్జెట్ తేటతెల్లం చేసిందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరిస్తోన్న విధానాలను ప్రజలు ఇప్పటికైనా గమనించి, రాబోయే ఎన్నికల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పాలని, ప్రజాసంక్షేమం, అభివృద్ధి కోసం పాటుపడే బిజెపికి మద్ధతు పలకాలని రమణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు మడ్డి శ్రీనివాస్, అబ్బిడి తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి ప్రాథమిక గొర్రెల పెంపకదారుల సహకార సంఘం అధ్యక్షుడిగా పోతరవేణి మహేష్



చిగురుమామిడి, ఫిబ్రవరి 06,(మనం న్యూస్) : మండలంలోని ఇందుర్తి గ్రామ ప్రాథమిక గొర్రెల పెంపకం దారుల సహకార సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన పోతరవేణి మహేష్ సోమవారం ఎన్నికయ్యారు. కార్యదర్శిగా సందవేణి మల్లేష్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గొర్రెల సంఘ సంక్షేమం, అభివృద్ధి కోసం తనవంతు కృషజ చేస్తామన్నారు. గొర్రెల పెంపకందారులకు పథకాలను వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే షుగర్ ఫ్యాక్టరీ తెరిపిస్తాం

### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్‌రెడ్డి



మెట్‌పల్లి రూరల్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్)ః కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని వేంపేట గ్రామంలో హాత్ సే హాత్ భారత్ జోడో కార్యక్రమం బ్లాక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం హాత్ సే హాత్ జోడో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంటింటి కి తిరుగుతూ ప్రజలను కలస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారం లో వున్నపుడు చేసిన అభివృద్ధి పనులను వివరించారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందేర్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ సందేశం కుల, మత ప్రాంతాల మధ్య విద్వేషాలు లేకుండా ఐకమత్యంగా ముందుకు సాగుతూ దేశాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే ముత్యంపేట్ సుగర్ ఫ్యాక్టరీ తెరిపించడంతో పాటు పసుపుకు మద్ధతు ధర కలిపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంపేట్ ఉప సర్పంచ్ పార్లమెంట్ యూత్ కో-ఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు రాజారెడ్డి, మండలం అధ్యక్షులు అంజిరెడ్డి, ఏఐసీసీ డాటా కో ఆర్డినేటర్ అవేజ్ నాయకులు బద్దం స్వామి, తుమ్మల లింగరెడ్డి, అల్లూరి లింగారెడ్డి, మామిడి మహేష్, బత్తుల గంగాధర్, నల్ల శేఖర్, అనంతన్, చాకలి శంకర్, అల్లూరి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిగురుమామిడి,ఫిబ్రవరి 06,(మనం న్యూస్) : కంటి వెలుగు శిబిరాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ ధర్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ జనవరి 19న ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం ఈ నెల 6 వరకు జరిగింది. చిగురుమామిడిలో 1409 మందికి పరీక్షలు చేసి 343 మందికి రీడింగ్ అద్దాలను, 166 మందికి ప్రిస్కిప్షన్ అద్దాల కోసం ఆర్డర్ పెట్టడం జరిగిందనానరు. ముల్కనూర్‌లో 938 మందికి పరీక్షలు చేయగా 237 మందికి రీడింగ్ అద్దాలను, 222 మందికి ప్రిస్కిప్షన్ అద్దాల కోసం ఆర్డర్ ప ఎట్టినట్లు తెలిపారు. పిచూపల్లిలో 370 మందికి పరీక్షలు చేయగా 90 మందికి రీడింగ్ అద్దాలను, 83 మందికి ప్రిస్కిప్షన్ అద్దాల కోసం ఆర్డర్ పెట్టినట్లు తెలిపారు. 7న సీతారాంపుర్‌లో కంటి వెలుగు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.

## జెడ్పీ స్టాండింగ్‌లో కమిటీ సమస్యల ప్రస్తావన



చిగురుమామిడి,ఫిబ్రవరి 06,(మనం న్యూస్) : జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశాలు జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చిగురుమామిడి జెడ్పీటీసీ గీకురు రవీందర్ మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై, సమస్యలను అదికారుల దృష్టికి తీసుకెళ్లారు.

# అయ్యో దేవుడా...

**-భూమిని కబ్జాచేసింది..అధికార పార్టీ కౌన్సిలర్ బంధువే**

**-దేవాదాయ భూమిలో అక్రమ భవననిర్మాణం**

**-ఇంత జరుగుతున్నా...అధికారులు ఏం చేస్తున్నట్టో...!?**

**-ఆగ్రహించిన వీహెచ్‌పీ నేతలు**

**-అక్రమ నిర్మానం నిజమే**

**-తొలగించి క్రిమినల్ కేసులు పెడతాం...దేవాదాయ కార్యదర్శి**

పెద్దపల్లి, ఫిబ్రవరి 06(మనం ప్రతినిధి): అధికార పార్టీ అండదండలతో ఏకంగా దేవాలయానికి చెందిన భూమిలో అధికార పార్టీకి చెందిన బంధువు అక్రమ భవన నిర్మాణం చేస్తున్నా మున్సిపల్ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరించడం ఏమిటని, ఇంతా జరుగుతున్నా అధికారులు ఏం చేస్తున్నట్టో అని పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. పట్టణ నడిబొడ్డున శ్రీసీతారామచంద్రస్వామి ఆలయానికి సంబంధించిన భూమిని అధికారపార్టీ నాయకుల అండదండలతో ఏకంగా దేవుని భూములే కబ్జా చేయడం.. అయ్యో దేవుడా...మీభూములకు కూడా దిక్కులేదా... మీ భూ ములను మీరే కాపాడుకోవాలని పట్టణ ప్రజలు వేడుకొంటున్నారు.జిల్లా కేంద్రంలోని కొలువైన పురాతనమైన శ్రీసీతారామచంద్ర స్వామి దేవాలయానికి చెందిన భూమిలో అధికార పార్టీ కౌన్సిలర్ బంధువు చేపట్టిన అక్రమ నిర్మాణ ం వివాదస్పదమయింది. విశ్వహిం దూ పరిషత్ నేతలు చేసిన ఫిర్యాదు మేరకు అక్రమ నిర్మాణ స్థలాన్ని సోమవారం పెద్దపల్లి దేవాదాయ ధర్మాదాయశాఖ కార్యదర్శి శంకర్ పరిశీలించి వివరాలు వెల్లడించారు. పట్టణంలోని సాగర్‌రోడ్డులో సర్వేనంబర్ 791లో ఎకరం 4గుంటల భూమి ఉందన్న ఆయన, 30ఏళ్ల క్రితమే కొంతమంది వ్యక్తులు ఆక్రమించి భవనాలు నిర్మాణం చేశారని తెలిపారు. 2017లో సర్వే చేసి దాదాపు 15గుంటలు భూమిని కాపాడి అందులో బోర్డులను కూడా ఏర్పాటు చేసి, స్థానిక మున్సిపల్ అధికారులకు లిఖితపూర్వక సమాచారం ఇచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదాయ భూమిలో నిర్మాణాల కోసం వచ్చే వారికి అనుమతులు ఇవ్వకూడదని లేఖలో పేర్కొన్నాట్లు వివరించారు. అయినప్పటికి దేవాలయ భూమిలో కొంతమంది వ్యక్తులు మూడు రోజుల క్రితం భవన నిర్మాణాన్ని చేపట్టారని, నిర్మాణాన్ని తొలిగించేందుకు ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా వారిపై, బిల్డరుపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. అంతకుముందు



ఆభూమిలో కాశాయజెండాలను కార్యదర్శి శంకర్ పాతారు.

**ఇది ముమ్మాటికి హిందువులను అవమానించడమే...**

**రాపర్తిగోపి,వీహెచ్‌పీ జిల్లా సేవాప్రముఖ్**

దేవాదాయ ధర్మాదాయ భూమిలో అక్రమం భవన నిర్మాణం చేపట్టడం ముమ్మాటికి హిందువుల మనోభావాలను దెబ్బతీయడమేనని విశ్వహిందూ పరిషత్ జిల్లా సేవా ప్రముఖ్ రాపర్తి గోపి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడి మాన్యాలను కాపాడాల్సిన అధికార పార్టీ ప్రజాప్రజాప్రతినిధులు, మేమేం చేసినా చెల్లుబాటు అవుతుందనే అహంకారంతో కబ్జాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోబమని హెచ్చరించారు. దేవాలయ భూమిలో అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్ బంధువు అధికార పార్టీ అండదండలతో అక్రమ నిర్మాణం చేపడుతున్నప్పటికి మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం సిగ్గుచేటని విమర్శించారు. అదే బీదవాడు ఎవరైనా చిన్నగా నిర్మాణాలు చేపడితే తట్టలు పారలు పట్టుకెళ్లి కేసులు నమోదు చేస్తారు కదా..దేవాలయ భూమలో అక్రమంగా అధికార బలంతో అక్రమ నిర్మాణం చేపడితే అధికారుల కళ్లకు కనపడలేదాని ప్రశ్నించారు. ఇప్పటికైనా అక్రమ నిర్మాణాన్ని కూల్చి, అక్రమణ దారులపై క్రిమినల్ కేసులు నమెదు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈయన వెంట నాయకులు ఎర్రోజు శ్రీకాంత్,సిరివేరి మధు,తదితరులు పాల్గొన్నారు.

## వినోద్‌కుమార్‌ను కలిసిన అంబేద్కర్ సంఘ నాయకులు



తిమ్మాపూర్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్)ః ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం తిమ్మాపూర్ మండల కమిటీ బాధ్యులు సోమవారం రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్ కుమార్ ను కరీంనగర్ జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అంబేద్కర్ యువజన సంఘం కమిటీ బాధ్యులు, సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్య క్రమంలో సుడా చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, తిమ్మాపూర్ మండలం అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పార్నంది జలపతి, జిల్లా ఉపాధ్యక్షులు వంతడుపుల సంపత్, కోయాడ మురళి ,గంగిపెల్లి సంపత్, కుంబా ల లత, బోర్ర రవి, దుర్గం అశోక్, తుర్పాటి అజ య్, దుర్గం రాజ మల్లయ్య, తాళ్లపల్లి నందకిషోర్, రోడ్డ రమేష్, అలవాల సంపత్, గాజసాగర్, దుర్గం సంతో ష్, ఆసంపెల్లి అశోక్, వంశీ, గోదరి కనకయ్య, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన వినోద్‌కుమార్



తిమ్మాపూర్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్)ః కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లలితాపూర్ సర్పంచ్ మర్రి కొండయ్య సతీమణి వనజ ఇటీవల మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయిని పల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్య క్షులు, సుడా చైర్మన్ జివి.రామకృష్ణారావులు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, ముంజంపల్లి సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి, మానకొండూర్ గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల మధు, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇంచార్జి గుర్రం కిరణ్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శాతరాజు యాదగిరి, దండుబో యిన శేఖర్, నెల్లి శంకర్ ముదిరాజ్, పురం అనిల్, మర్రి అశోక్, రాయికంటి కిరణ్, పిండి సందీప్, గంగుల రవి, బోయిని వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాకు యత్నం.. పట్టాదారులపై దాడి



కోరుట్ల, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): భూకబ్జా చేసేందుకు యత్నించిన న్యాయవాదిని అడ్డుకున్న పట్టాదారులపై దాడి చేసిన సంఘటన కోరుట్ల పట్టణంలోని 6వ వార్డులో చోటుచేసుకుంది. బాధితులు చిట్యాల నారాయణ తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల పట్టణ విలీన గ్రామమైన యఖీన్ పూర్ జాతీయ రహదారి అనుకోని ఉన్న సర్వేనెంబర్ 452 లోని 15 గుంటల స్థలం లో గత 70 సంవత్సరాలుగా తమ తండ్రి, తాతల పేరు మీద ఉన్న భూమి ని పట్టాదారులైన చిట్యాల నారాయణ బేస్మెంట్ కోసం నిర్మాణం చేస్తుండగా వంతడుపుల అరుణ్ కుమార్ అనే న్యాయవాది వచ్చి వారిపై దాడికి యత్నించారు. ఇట్టి స్థలం తాము కొనుగోలు చేశామని పట్టాదారులతో పేర్కొంటూ నకిలీ పేపర్లు చూపిస్తూ కొంతమందిని తీసుకొచ్చి తమను భయభ్రాంతులకు గురి చేశారని బాదితా కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఇదే విషయమై గత ఆరు నెలల నుండి పలువురిని తీసుకొచ్చి భూమి కబ్జా చేసేందుకు ప్రయత్నం చేశారని ఆరోపించారు. సోమవారం తమ సొంత స్థలంలో బేస్మెంట్ నిర్మాణం చేసుకుంటుండగా వన తడుపుల అరుణ్ కుమార్‌తోపాటు బాబా అనే వ్యక్తి వచ్చి తనతో పాటు తన సోదరుడు నరసయ్య పై దాడి చేశారని వాపోయారు. దాడికి యత్నించిన అరుణ్ కుమార్ ను అడ్డుకునే క్రమంలో తోపులాట జరిగిందని నారాయణ తెలిపారు. బాధితులు 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు అరుణ్ కుమార్ ను తీసుకెళ్లినట్లు, తాము ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తానని ఎస్ఐ సతీష్ కుమార్ తెలిపినట్లు బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

కాగా ఈ విషయంలో అరుణ్ కుమార్ కు కోరుట్ల ఆరో వార్డు కౌన్సిలర్ బద్ది సుజాత భర్త మురళి సహకరించినట్లు ఆరోపించారు. తమ పట్టా భూమి కబ్జా చేసేందుకు ప్రయత్నించిన వారిపై దీనికి సహకరించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని బాదిత కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభించిన కోమటిరెడ్డి



కరీంనగర్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు నాలుగువేల పైచిలుకు కిలోమీటర్లు భారత్ జోడో పాదయాత్రకు కొనసాగింపుగా హాత్ సే హాత్ జోడో పాదయాత్రను మంకమ్మతోటలోని వేంకటేశ్వరస్వామిగుడి నుండి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , ముఖ్య నాయకులు కార్యకర్తలు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈపాదయాత్ర ద్వారా రాహుల్ గాంధీ సందేశంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై చార్జిషీట్ ను జతపరచి గడప గడపకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్ర రెండు నెలలపాటు కొనసాగుతుందని రెండు నెలల పాదయాత్రలో ప్రతిఇంటికి చేరుకుంటాం అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. ప్రజలనుండి మంచి స్పందన వస్తుందని ఆకాశాన్నంటిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలవల్ల,కేసిఆర్ ఇచ్చిన నెరవేరని హామీల వల్ల బిజెపి,బిఆర్ఎస్ పార్టీలపై ప్రజలు వ్యతరేకభావంతో ఉన్నారని నరేందర్ రెడ్డి అన్నారు. దొంతరవేని శ్రీకాంత్ యాదవ్, పున్న అనిల్ ఆధ్వర్యంలో పాదయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సమద్ నవాబ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, చర్ల పద్మ, కుర్ర పోచయ్య ,ధన సింగ్, పోరండ్ల రమేష్ ,షేక్ షేహన్నా, ముక భాస్కర్ ,అనిల్, కమల్, కీర్తి కుమార్ ,అష్రాఫ్ ,షబానా ,నదీమ్, మహమ్మద్ భారీ, సిరాజుద్దీన్, కాంతయ్య పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుని కుటుంబానికి పరామర్శ



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): వావిలాల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువజన నాయకులు గొర్ల సతీష్ తండ్రి రాజమల్లు ఇటీవల మృతి చెందగా, జడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, దొడ్డె ప్రసాద్‌లు సోమవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించి, మృతుని కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జక్కన శ్రీలత సత్యం, ఎంపిటిసి సభ్యులు మర్రి మల్లేశం, బిఆర్ఎస్ నాయకులు మైస మహేందర్, కొండా అర్జున్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మతల్లి గుడి నిర్మాణానికి విరాళాలు



జమ్మికుంట రూరల్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): జమ్మికుంట మండలంలోని మాచనపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి గుడి నిర్మాణానికి మాచనపల్లి గ్రామానికి చెందిన దాతలు బోళవేన సమ్మయ్య 51వేల116 రూపాయలు, పర్లపల్లి సంపత్ 10 వేల 116 రూపాయల విరాళాలను సోమవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు పొల్సాని రాజేశ్వరరావు, కనవేన రాజమల్లు, పర్లపల్లి రమేష్, పర్లపల్లి నాగరాజు, అప్పని రాజు, పోతరాజు కుమరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్ పేలి వ్యక్తి దుర్మరణం





కొత్తపల్లి, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): గ్యాస్ సిలిండర్ పేలి ఒకరు దుర్మరణం పాలైన ఘటన కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండల ఖాజీపూర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. ఖాజీపూర్ గ్రామంలో ఎస్ఎంఎస్ రాక్ కటింగ్ కంపెనీ నిర్వాహకులు రామ్‌లాల్ చౌదరి హైదరాబాద్‌లోని భార్యపిల్లలను కలుసుకుని సోమవారం ఉదయం కంపెనీలోని ఆయన నివాసానికి వచ్చారు. అనంతరం వంట చేసుకునేందుకు గ్యాస్ స్టవ్‌ను వెలిగించగా, అప్పటికే గ్యాస్ లీకయి ఉండడంతో సిలిండర్ పేలి కిచెన్‌తో పాటు బెడ్ రూం కూలిపోయి, ఆయన అక్కడికక్కడే మరణించారు. మృతుని బావమరిది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లి ఎస్సై ఎల్లాగౌడ్ తెలిపారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



కోరుట్ల, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): కోరుట్ల మండలంలోని కల్లూర్ కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలలో సోమవారం కోరుట్ల సి ఐ రాజశేఖర్ రాజు వ్యక్తిత్వ వికాసం, సైబర్ నేరాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత విలువలతో కూడిన అలవాట్లు నేర్చుకోవాలని, తల్లిదండ్రుల ను గౌరవిస్తూ వారు చూపిన మార్గంలో నడవాలని సూచించారు. తెలియని వారితో, వాట్సప్ ఫేస్‌బుక్ ఇతర మాధ్యమాల ద్వారా స్నేహం చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. సమాజంలో ఇటీవల జరుగుతున్న హత్యలు, ఆత్మహత్యలు వ్యక్తిత్వ విలువలు లేకుండా సమాజంలోని మంచి చెడులు తెలవకుండా, తెలుసుకోకుండా వ్యవహరించే విద్యార్థుల వల్లే జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులున్నా తల్లిదండ్రులతో పంచుకోవాలని, అత్యవసర సమయంలో 100కు డయల్ చేయాలని విద్యార్థినులకు సూచించారు. ఎస్ఐ చిర్ర సతీష్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉంటూ తల్లిదండ్రులను,కుటుంబ సభ్యులను అప్రమత్తం చేయాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంతడుపుల అంజయ్య, చిట్నేని రమేష్, శిరీష, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయులు జన్మదిన వేడుకలు



తిమ్మాపూర్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎలుక ఆంజనేయులు జన్మదిన వేడుకలను సోమవారం కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎలుక అనిత– ఆంజనేయులు దంపతులను వారి నివాసంలో కలిసిన నాయకులు ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యులు మేడి మహేష్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు మేడి అంజయ్య, గంట శ్రీనివాస్, తాళ్ల వెంకటేష్, దామర సత్యం, వేన్న రాజు, వెన్న రాజమల్లయ్య, దుబ్బాల జీవన్, దండి రవి, దశరథం, సోమయ్య, న్యాయవాది రాకం కనకయ్య, రమేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



కోరుట్ల రూరల్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): కోరుట్ల మండలం నాగులపేట గ్రామానికి చెందిన కడప వైష్ణవి అనే ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు మెట్‌పల్లిలోని ఓ ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతుంది. ఇటీవల హాస్టల్‌లో కాలు బెణికి నడవలేక ఇబ్బంది పడుతుండటంతో వైద్య పరీక్షల నిమిత్తం కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించగా, విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సలహా ఇచ్చారు. ఇంటి వద్దే ఉంటున్న వైష్ణవి సోమవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరు లేని సమయంలో ఆత్మహత్యకు పాల్పడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## పంటలు నీట మునిగిన రైతులకు నష్టపరిహారం అందించాలి

**బిజెపి మండల అధ్యక్షులు తిరుపతిరెడ్డి**



ఇల్లంతకుంట ఫిబ్రవరి 6 (మనం న్యూస్): సిరికొండ గ్రామ పెద్ద చేరువులో నీట మునిగిన 200 ఎకరాల వ్యవసాయ భూములకు సంబంధించిన రైతులకు తక్షణమే నష్ట పరిహారం అందించాలని కోరుతూ బిజెపి మండల అధ్యక్షులు బెంద్రం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ రైతులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ చెరువులో పంటలు మునిగి రైతులు నష్టపోవడంతో పాటుగా, గ్రామానికి తాగు నీరందించే బావి చెరువులో మునిగి, తాగునీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే సమస్య పరిష్కరించి రైతులతో పాటు ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రాస్తులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి




కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): యాదవుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌ను ముట్టడించారు. ఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బండి మల్లన్న యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గొల్ల, కురుమల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. తక్షణమే యాదవ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని, గొర్ల కాపలాదారుల సహకార సంఘం ఎన్నికలు వెంటనే నిర్వహించాలని, 50 సంవత్సరాలు నిండిన గొల్ల, కురుమలకు నెలకు 6 వేల రూపాయల పింఛను ఇవ్వాలని, రెండో విడత గొర్ల పంపిణీ పథకం చేపట్టాలని, ఎస్ ఎస్ టి రిజర్వేషన్లు పునరుద్ధరించాలని, రాబోవు ఎన్నికల్లో గొల్ల ,కురుమలకు అత్యధిక సంఖ్యలో సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో యాదవ కార్పొరేషన్ ను ప్రకటించాలని లేనిపక్షంలో ఈనెల 8వ తేదీన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా కొమురయ్య యాదవ్, యాదవ కుల పోరాట సమితి నాయకులు, గొల్ల కురుమ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముట్టడి



ఎలిగేడు,ఫిబ్రవరి 06 మనం న్యూస్ : ఎలిగేడు మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్‌స్టేషన్ ను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ముట్టడించారు. అనంతరం విద్యుత్ ఏఈ సంపత్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ త్రీ ఫేజ్ కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియక అన్నదాతలు వ్యవసాయ బావుల వద్ద పడిగాపులు కాస్తున్నారని పేర్కొన్నారు. ఏసిడి చార్జీలతో పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని తక్షణమే ఏసిడి చార్జీలు తొలగించాలని కోరారు. రైతులకు 24 గంటల ఉచిత కరెంటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల సంతోష్‌రావు,అర్షనపెల్లి వెంక టేశ్వరరావు, కోరుకంటి వెంకటేశ్వరరావు, రామ్‌రెడ్డి, తిరుపతిగౌడ్, తాటిపల్లి రమేష్,సతీష్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సొమ్ము..

# నాందేడ్‌లో ఖర్చు చేశారు

**- బిఆర్ఎస్‌కు వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి.?**

**- కెసిఆర్‌కు ఇవే చివరి రోజులు**

**: వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నగేశ్**




కరీంనగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 6 (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీని స్థాపించిన కెసిఆర్ నాందెడ్‌లో జరిగిన సమావేశం సందర్భంగా తెలంగాణ సొమ్మును ఖర్చు చేశారని వైఎస్సార్ టిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కె.నగేష్ ఆరోపించారు. నిన్న మొన్నటి వరకు ప్రాంతీయ పార్టీగా ఉన్న టిఆర్ఎస్, బిఆర్ఎస్‌గా రూపాంతరం చెందగానే వేల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చాయని ప్రశ్నించారు. సోమవారం కరీంనగర్‌లోని ప్రెస్‌భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులను వినియోగిస్తూ కెసిఆర్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో వేలాది కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలు జరిగాయని, వీటన్నింటిపై సిబిఐ విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సచివాలయంలో జరిగిన అగ్ని ప్రమాదంపై విచారణ జరిపించాల్సిన అవసరముందన్నారు. బిఆర్ఎస్ పార్టీకి ఢిల్లీ, హైదరాబాద్‌లతో పాటు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సొంత భవనాలు, కార్యాలయాలు నిర్మించుకునే నిధులు ఎక్కడిన నుంచి వచ్చాయో ప్రకటించాలన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలివ్వలేని దుస్థితి నెలకొనగా, కెసిఆర్ మాత్రం లక్షల కోట్ల రూపాయలు బిఆర్ఎస్ పేరిట వెదజల్లుతున్నారన్నారు. సభలు, సమావేశాల పేరిట తెలంగాణ వనరులను తాకట్టు పెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. స్వార్థ ప్రయోజల కోసం వందల కోట్లు ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో కెసిఆర్ ప్రజలు తగిన బుద్ధి చెపుతారని అన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్ టిపి రాష్ట్ర నాయకులు డాక్టర్ శివరామ్, నాయకులు గంది రాజేశ్వర్‌రావు, ఊకంటి రవిందర్ రెడ్డి, పోలు శ్రీనివాస్, నర్సయ్య, సంపత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే ట్రస్ట్ ముఖ్య లక్ష్యం

**మంథని ఎంపీపీ కొండ శంకర్**



మంథని,ఫిబ్రవరి 06 మనం న్యూస్ : పేద విద్యార్థుల ఆకలి తీర్చడమే ట్రస్ట్ ముఖ్య లక్ష్యమని ఎంపీపీ కొండా శంకర్ అన్నారు. సోమవారం పుట్ట లింగమ్మ చాటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యా ర్థులకు ఉచిత మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అనసూయమ్మ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. కరోనా కంటే ముందు నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ కళాశాలలో మూడు నెలల పాటు ఉచిత మధ్యాహ్న భోజనం అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈసారి సైతం నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ జూనియర్,డిగ్రీ కళాశాలలో వార్షిక పరీక్షలు ప్రారంభమయ్యే వరకు విద్యార్థులకు ఉచిత మధ్యాహ్నం భోజనాన్ని అందించడం ఎంతో గొప్ప విషయం అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం,ఎంపీపీ కొండ శంకర్,జెడ్పిటిసి తగరం సుమలత,ప్యాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్,మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్,వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్‌రెడ్డి, ఎంపిటిసి పెగడ శ్రీనివాస్,కౌన్సిలర్లు వీకే రవి, అధ్యాపకులు కొండ మీద ఝాన్సీ,బొల్లావారం శ్రీదర్‌రావు,గందేశ్రీ రవి,జగన్నతుల తిరుపతి,పనకంటి శశాంక్,రావుల తిరుమల్, హనుమండ్ల నగేష్,ఎల్ఆర్ కె రాజేశ్వరరెడ్డి,మ్యాకాల శ్రీదేవి, పెడి మానస,ఆరెపల్లి కొమురయ్య, జాడి చిన్నయ్య, సిబ్బంది కుక్కల రాజయ్య,సోంశెట్టి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పెట్టదు, అడుక్కు తననివ్వదు..!

**పాత పెన్షన్ అమలు చేసే రాష్ట్రాలపై కేంద్రం తీరు**

**టిఎస్‌సిపిఎస్ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మ్యాన పవన్‌కుమార్**



ధర్మపురి,ఫిబ్రవరి 06 మనం న్యూస్ : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే రాష్ట్రాలకు అదనపు రుణాలు ఇచ్చేది లేదని కేంద్ర ప్రభుత్వం 2023 -24 ఆర్థిక సంవత్సరానికి జారీ చేసిన సర్క్యులర్‌పై తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మ్యాన పవన్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మ్యాన పవన్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల సొమ్మును తనకపెట్టే అధికారం ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి తనఖా పెట్టుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడుందని ప్రశ్నించారు. ఉద్యోగుల సామాజిక భద్రత సంక్షేమం కోరే రాష్ట్రాలు పాత పెన్షన్లు అమలు చేస్తున్నాయని వాటికి ఆర్థిక సహకార అందించాల్సింది పోయి ఆర్థిక ఆంక్షలు విధించి కేంద్రం ఆలోచన ఎప్పుడు కార్పొరేట్‌కు అనుకూలంగానే ఉంటుందన్నారు. ఉద్యోగుల డబ్బులతో అదాని లాంటి వాళ్ల షేర్లలలో పెట్టుబడి పెట్టి వాళ్లు బిలియనీర్‌లు అవుతున్నారు. సీపీయస్ ఉద్యోగులు జూదంలో ఓడుతున్నారన్నారు. కేంద్రం పిఎఫ్ఆర్‌డిఏ చట్టం రద్దు చేయదు,రద్దు చేస్తున్న రాష్ట్రాలకు ఆ అడ్డు పుల్లలు వేస్తున్నాదని అమ్మ పెట్టదు,అడుక్కు తిననివ్వదు అన్నట్లు ఉందన్నారు. సీపీయస్ ఉద్యోగుల విషయంలో కేంద్ర ప్రభుత్వ తీరు అత్యంత దారుణంగా ఉందని,రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక క్రమశిక్షణ కోసం పిఆర్‌బిఎం చట్టం లాంటి కొన్ని నిబంధనలను నిర్దేశించడం మంచిదే,దానికి అనుగుణంగా రాష్ట్రాల రుణ సేకర పరిమితిని నిర్ధేశించాలి. కానీ ఉద్యోగుల శేష జీవితాలకు సంబంధించిన పెన్షన్లను కూడా అమానవీయంగా రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చే రుణాలతో ముడి పెట్టడం ప్రజాస్వామ్య మరియు సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వాన్ని ఆదర్శంగా తీసుకుని వృద్ధ తల్లిదండ్రుల బాగోగులను వదిలివస్తే అదనపు వ్యక్తిగత రుణాలను ఇస్తామని బ్యాంకులు కూడా ముందుకు వస్తాయేమో అని అన్నారు. తెలంగాణ సీపీయస్ యూనియన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్ మాట్లాడుతూ సీపీయస్ రద్దుచేయాలనుకునే రాష్ట్రలకు ఇది ముందు కాళ్లకు బంధనాలు వేయడం వంటి,బెదిరింపు ధోరణి సరికాదని ఈ సర్క్యులర్ వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంగాధరి మహేష్,ప్రధాన కార్యదర్శి సర్వ సతీష్,కోశాధికారి గొల్లపల్లి మహేష్‌గౌడ్,బండారి సతీష్,వీరబత్తిని శ్రీనివాస్,సందరికారి రాజేష్,సందుబట్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు.